క్లుప్తంగా

సోంపురంలో 'ఫ్యామిలీ డాక్టర్'



ఇంటికి వెళ్లి వృద్ధుడికి వైద్యపరీక్షలు చేస్తున్న డాక్టర్ అజయ్‌కుమార్

వేపాడ: మండలంలోని సోంపురంలో బొద్దాం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధి కారి కె.అజయ్‌కుమార్ ఆధ్వర్యంలో సోమవారం 'ఫ్యామిలీ డాక్టర్' కార్యక్రమం నిర్వహించా రు. శిబిరంలో 127 మందికి వైద్య సిబ్బంది వివిధ వైద్య పరీక్షలు చేశారు. అవసరమైన వారికి ఈసీజీ టెస్ట్ నిర్వహించారు. ఉచితంగా మందు లు పంపిణీ చేశారు. అనంత రం వైద్య సిబ్బం ది గ్రామంలో గృహసందర్శన చేసి అనారోగ్య సమస్యలతో మంచాలకు పరిమితమైన రోగు లకు వైద్యసేవలందించారు. సీహెచ్ఓ ఓ.బి.అ రుణ్‌కుమార్, హెచ్ఎస్ శేఖర్‌బాబు, ఏఎన్ఎం స్వప్నకుమారి,ఆశ వర్కర్లు, 104 సిబ్బంది పాల్గొన్నారు.

సీసీ రోడ్డు,కాలువల నిర్మాణం



సీసీ రోడ్డు పనులను పర్యవేక్షిస్తున్న నాయకులు

జామి: మండలంలో జె.డి.వలస గ్రామంలో సీసీరోడ్డు,కాలువల నిర్మాణ పనులు చురుగ్గా సాగుతున్నాయి. గ్రామంలోని రజకపేటలో రూ.5 లక్షలతో సీసీరోడ్డు నిర్మాణ పనులను స్థానిక సర్పంచ్ చిటికిరెడ్డి రామునాయుడు,వై ఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ గొర్లె రవికుమార్ సోమవారం భూమిపూజ చేసి ప్రారంభిం చారు. సర్పంచ్ మాట్లాడుతూ 120 మీటర్ల మేర సీసీ రోడ్డు నిర్మించనున్నామని తెలిపారు. అలాగే ఎస్సీ కాలనీలో 'గడప గడపకు మన ప్రభుత్వం' నిధులు రూ.2.4 లక్షలతో సీసీ కాలువలు నిర్మిస్తున్నామని చెప్పారు.

లింగ వివక్ష తగదు



అవగాహన కల్పిస్తున్న ఏపీఎం శ్రీనివాస్, తదితరులు

గంట్యాడ: లింగ వివక్ష తగదని, ఆడ, మగపిల్ల లను సమానంగా చూడాలని వెలుగు ఏపీఎం శ్రీనివాస్ అన్నారు. జండర్ అధారిత హింసకు వ్యతిరేకంగా జాతీయ కార్యక్రమంలో భాగంగా గంట్యాడ సచివాలయంలో గ్రామస్తులకు సోమవారం అవగాహన కల్పించారు. ఈసంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఆడపిల్లలపై వివక్ష చూపరాదన్నారు. ఆడపిల్లలు మగపిల్లల తో సమానంగా అన్నిరంగాల్లోనూ రాణిస్తున్నా రని చెప్పారు. ఎఫ్‌పీఓ ఏపీఎం శైలేష్, సీసీలు చినబాబు, అచ్చంనాయుడు, ముత్యాల నాయుడు, దేవుడమ్మ తదితరులు పాల్గొ న్నారు.

గ్రామాల్లో వికసిత్ భారత్ సంకల్పయాత్ర



కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న బీజేపీ నాయకుడు సూర్యారావు

శృంగవరపుకోట: మండలంలోని ధర్మవరం, మామిడిపల్లి గ్రామాల్లో బీజేపీ నాయకుడు డి.సూర్యారావు ఆధ్వర్యంలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర సోమవారం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు వివరించి, ఆపథకాలు అందుతున్నా యా లేదా అని ఆరా తీశారు. ఈసందర్భంగా సూర్యారావు మాట్లాడుతూ పీఎం అవాజ్ యోజన, గరీబ్ ల్యాణ్ అన్న యోజన, ఆయు ష్మాన్ భారత్, ఉజ్వల్ యోజన, విశ్వకర్మ, కిసాన్ సమ్మాన్, స్వమిత్వ జన్‌ధన్ యోజన, జీవన్ జ్యోతి బీమా, అటల్ పెన్షన్ యోజన, పీఎం ప్రణామ్ వంటి పథకాలు క్షేత్రస్థాయిలో అమలవుతున్న తీరు తెలుసుకోవడానికే ఈయాత్ర చేపట్టినట్టు చెప్పారు.

నేడు ఎం.కొత్తవలసలో 'వై ఏపీ నీడ్స్ జగన్'

బొండపల్లి: 'ఆంధ్రాకు జగనే ఎందుకు కావాలి' కార్యక్రమాన్ని ఎం.కొత్తవలస గ్రామం లో మంగళవారం సాయంత్రం నిర్వహించను న్నట్లు ఎంపీపీ చల్లా చలంనాయుడు, వైఎస్సా ర్‌సీపీ మండల అధ్యక్షుడు బొద్దల చిన్నం నాయుడు సోమవారం తెలిపారు. కార్యక్రమా నికి మండలంలోని అన్ని గ్రామాల సర్పంచ్ లు, ఎంపీటీసీలు, నాయకులు హాజరు కావాలని కోరారు.

శివోహం



గజపతినగరం: గజపతినగరంలో శివలింగానికి అభిషేకం చేస్తున్న అర్చకులు

- శివ నామస్మరణతో మార్మోగిన ఆలయాలు

కార్తీకమాసం రెండో సోమవారం సంద ర్భంగా గజపతినగరం, చీపురుప ల్లి,ఎస్.కోట నియోజకవర్గాల్లోని ఆల యాలు శివనామస్మరణతో మార్మో గిపోయాయి. వేకువ జాము నుంచే భక్తులు ఆలయాల వద్ద క్యూకట్టారు. అర్చకులు భక్తులతో ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేయించారు.ఆలయ ప్రాం గణాల్లోని పలు ఆల య ఆవరణల్లో ఉన్న ధ్వజస్తంభాలు, తులసి కోటలు, ఉసిరి, రావిచెట్ల వద్ద మహిళలు దీపా రాధన చేశారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా నిర్వాహకు లు ఏర్పాటు చేశారు. ఆలయాల వద్ద ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మధ్యా హ్నం అన్నదానం నిర్వహించారు.

– గజపతినగరం/చీపురుపల్లి /ఎస్.కోట సాక్షి నెట్‌వర్క్



వేపాడ: బొద్దాం ఉమాబ్రహ్మలింగేశ్వరస్వామి ఆలయంలో స్వామివారిని దర్శించుకుంటున్న భక్తులు



వేపాడ: బొద్దాం శివాలయంవద్ద అన్నసమారాధన



వేపాడ: వేపాడలో గౌరమ్మను నెలకొల్పిన ప్రాంగణంలో అన్నప్రసాదం స్వీకరిస్తున్న భక్తులు



బొండపల్లి: గెద్దపేటలో అన్నప్రసాదం స్వీకరిస్తున్న భక్తులు



మెరకముడిదాం: గర్భాం రామాలయం వద్ద ఏర్పాటు చేసిన హరిహరుల విగ్రహం వద్ద పూజలు, భజన చేస్తున్న భక్తులు



గజపతినగరం: గజపతినగరం శివాలయంలో రావిచెట్టు వద్ద దీపారాధన చేస్తున్న మహిళలు



గుర్ల: గుర్ల శివాలయంలో పూజలు చేస్తున్న భక్తులు



గంట్యాడ: పెదవేమలి శివాలయంలో పూజలు చేస్తున్న భక్తులు



లక్కవరపుకోట: ఎల్.కోటలో పూజలు అందుకుంటున్న వీరభద్రస్వామి



జామి: అలమండ రైల్వేస్టేషన్ వద్ద పూజలందుకుంటున్న మల్లికార్జునస్వామి



కొత్తవలస :వీరభద్రపురం శివాలయంలో శివలింగానికి అభిషేకాలు చేస్తున్న అర్చకులు



దత్తిరాజేరు: కోమటిపల్లి సోమలింగేశ్వరస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు



చీపురుపల్లి: చీపురుపల్లిలోని నీలకంఠేశ్వరస్వా మి దేవస్థానం వద్ద ప్రసాదం పంపిణీ చేస్తున్న జెడ్పీటీసీ వలిరెడ్డి శిరీష



చీపురుపల్లిరూరల్: పి.కె.పాలవలసలో బ్రహ్మకుమారీస్ సేవా కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన ద్వాదశ జ్యోతిర్లింగాలు

లక్ష బిల్వార్చన, సహస్ర దీపాలంకరణ



వేపాడ: జగయ్యపేటలో సహస్ర దీపాలంకరణలో పాల్గొన్న మహిళలు



వేపాడ: జగ్గయ్యపేటలో లక్షబిల్వార్చన చేస్తున్న భక్తులు

వేపాడ: మండలంలోని జగ్గయ్యపేట గ్రామంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆదివారం రాత్రి కార్తీక దామోదరునికి లక్ష బిల్వార్చన, సహస్ర దీపాలంక రణ కార్యక్రమం నిర్వ హించారు. పురోహితులు లట్టాల కృష్ణయ్యప్ప బృందం మంత్రోచ్ఛరణాలతో శివు నికి ప్రత్యేక పూజలు చేశారు. వేపాడ,వల్లం పూడి, జగ్గయ్యపేట, శింగరాయి, గుడివాడ, సోం పురం, అరిగిపాలెం తదితర గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఆకట్టుకున్న దీపాలంకరణ

మెరకముడిదాం: మండల కేంద్రంలోని శివాలయం లో కార్తీకపౌర్ణమి సందర్భంగా ఆదివారం రాత్రి భక్తులు చేసిన దీపారాధన ఆకట్టు కుంది. రంగుల తో శివలింగం ఆకృతిని వేసి సహస్రదీపాలతో అలంకరించారు.అలాగే సోమలింగాపురంలోని సూర్య నారాయణమూర్తిస్వామి, ఉమాసోమలింగే శ్వరస్వామి ఆలయాల ప్రాంగణంలో మహిళలు దీపారాధన చేశారు.



మెరకముడిదాం: మెరకముడిదాం శివాలయంలో దీపారాధన

సీసీరోడ్డు పనుల అడ్డగింత

గుర్ల: జమ్ము గ్రామంలోని పెద్ద వీధిలో సిమెం ట్ రోడ్డు పనులను స్థానిక టీడీపీ నాయకులు మండల రమణ, జమ్ము అప్పలనాయుడు అడ్డుకున్నారు. గతంలో 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమంలో భాగంగా గ్రామా నికి వచ్చిన ప్రజాప్రతినిధులను పెద్ద వీధికి సీసీ రోడ్డు వేయించాలని స్థానికులు కోరారు. రోడ్డు నిర్మాణానికి ప్రజాప్రతినిధులు 'గడప గడపకు మన ప్రభుత్వం' నిధుల నుంచి రూ.4.40 లక్షలు మంజూరు చేశారు. సర్పంచ్ జమ్ము నరసింహమూర్తి సోమ వారం రోడ్డు పనులను ప్రారంభిస్తుండగా..టీడీపీ నాయకు లు వచ్చి సీసీ రోడ్డు వేయడానికి వీలు లేదని ఘర్షణకు దిగారు. సీసీ రోడ్డు వేస్తున్న స్థలం మొత్తం ప్రభుత్వ భూమి అయినప్పటికీ రోడ్డు వేయనీయకుండా అడ్డుకోవడం సరికాదని టీడీపీ నేతలపై స్థానిక మహిళలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

విశ్రాంత ఉద్యోగుల కార్తీక వనసమారాధన రేపు

చీపురుపల్లి: ఏపీ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల చీపురుపల్లి, మెరకముడిదాం మండలాల యూనిట్ ఆధ్వర్యంలో బుధవారం కార్తీక సమారాధన, సర్వ సభ్య సమావేశాన్ని నిర్వహించనున్నట్లు ఆ సంఘం అధ్యక్షుడు పొట్నూరు సత్యం, ప్రధాన కార్యదర్శి అంపో లు సత్యనారాయణ సోమవారం ఓ ప్రకటన లో తెలిపారు. పట్టణంలోని ఆర్ఈసీఎస్ ప్రధాన కార్యాలయం ఎదురుగా ఉన్న మామిడి తోటలో ఉదయం 8 గంటల నుంచి కార్యక్రమాలు ప్రారంభ మవుతాయని పేర్కొన్నారు. 73 ఏళ్లు నిండిన విశ్రాంత ఉద్యోగులను సత్కరించనున్నట్లు తెలిపారు. చీపురుపల్లి, మెరకముడిదాం మండ లాల్లో ఉన్న విశ్రాంత ఉద్యోగులంతా కుటుంబ సభ్యులతో కలిసి హాజరు కావాలని కోరారు.

రాజ్యాంగ పరిరక్షణకు పాటుపడదాం



కోర్టులో న్యాయవాదులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న న్యాయమూర్తి వాణి

శృంగవరపుకోట: ప్రతి ఒక్కరూ రాజ్యాంగ పరిరక్ష ణకు పాటుపడాలని స్థానిక సెకెండ్ క్లాస్ మున్సిఫ్ కోర్టులో న్యాయమూర్తి సబ్బవరపు వాణి ఆధ్వర్యం లో సోమవారం భారత రాజ్యాంగ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్యాంగానికి కట్టుబడి ఉంటామని న్యాయవాదులు,ఉద్యోగుల తో జడ్జి ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం మాట్లా డుతూ అందరూ రాజ్యాంగానికి బద్ధులై, రాజ్యాం గాన్ని గౌరవించాలని పిలుపునిచ్చారు. బార్‌అసోసి యేషన్ అధ్యక్ష, కార్యదర్శులు అల్లు సత్యాజీ, డబ్ల్యూ.ఎస్.శర్మ, న్యాయవాదులు బి.త్రిమూర్తులు, ఎం.చంద్రశేఖర్, బి.వి.ఎస్.రామారావు, బి.సత్య నారాయణ, ఎలమంచిలి ప్రసాద్, టి.వి.ఆర్.మూ ర్తి, సీహెచ్.ఆర్.ఏ.నాయుడు, బి.వెంకటరావు, బి.శివశేఖర్‌బాబు, శేఖర్, ఎం.అనూరాధ, తదితరు లు పాల్గొన్నారు.

సమస్యలకు సకాలంలో పరిష్కారం



వినతులు స్వీకరిస్తున్న ఎంపీపీ చలంనాయుడు, జెడ్పీటీసీ సూర్యప్రకాశరావు

బొండపల్లి: 'స్పందన' కార్యక్రమంలో ప్రజలు తమ సమస్యలను తెలుపుతూ అందించే వినతులకు సకాలంలో పరిష్కారం చూపాలని అధికారు లకు ఎంపీపీ చల్లా చలంనాయుడు, జెడ్పీటీసీ రాపాక సూర్యప్రకాశరావు సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ప్రజాసమస్యల పరిష్కార వేదిక 'స్పందన' కార్యక్రమం సోమవారం నిర్వ హించారు. ఈసందర్భంగా అధికారులతో కలిసి ప్రజల నుంచి వినతి పత్రాలు స్వీకరించారు. దేవు పల్లి గ్రామ రెవెన్యూ పరిధిలో గ్రీన్‌ఫీల్డ్ జాతీయ రహదారి నిర్మాణం కోసం తన భూమిని సేకరించి నష్ట పరిహారం అందించలేదని రైతు బంగారు పైడి తల్లి వినతిపత్రం అందజేసింది. అలాగే పలు సమ స్యలపై వినతులు అందాయి. కార్యక్రమంలో తహ సీల్దార్ డి.జి.ఎస్.ప్రసాదరావు, ఎంపీడీఓ వై.వి.రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సంఘటితంగా హక్కులను సాధించుకుందాం



మాట్లాడుతున్న రాష్ట్ర పింఛన్‌దారుల సంఘం ఉపాధ్యక్షుడు రాఘవరాజు

కొత్తవలస: ప్రభుత్వ పింఛన్‌దారులమంతా సంఘ టితంగా ఏర్పడి మనకు వర్తించే హక్కులను సాధిం చుకుందామని రాష్ట్ర పింఛన్ దారుల సంఘం ఉపా ధ్యక్షుడు జి.ఆర్.రాఘవరాజు పిలుపు నిచ్చారు. మండల కేంద్రంలో ఏపీ పింఛన్‌దారుల కొత్తవలస తాలూక యూనిట్ సంఘం వార్షిక సర్వసభ్య సమా వేశాన్ని సంఘం అధ్యక్షుడు కె.వెంకటేశ్వర్లు అధ్యక్ష తన సోమవారం నిర్వహించారు. అతిథిగా హాజరైన రాఘవరాజు మాట్లాడుతూ సంఘం పరి ధిలో సుమారు 500 మంది పింఛన్‌దారులు ఉన్నా రని, కానీ సమావేశానికి అతి తక్కువ మంది హాజ రు కావడంపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ సంఘటితంగా ఉంటూ డీఏ, పీఆర్సీ ల సాధనకై కృషి చేయాలని అన్నారు. అంతకుముం దు సంఘం ఆర్థిక లావాదేవిలను సంఘం కార్యద ర్శి జి.వి.రమణ సభ్యులకు వివరించారు. డిప్యూటీ తహసీల్దార్ తమటపు రమేష్, సబ్ ట్రెజరీ అధికారి ఎం.కుమార్, సంఘం గౌరవ అధ్యక్షుడు బొబ్బిలి అప్పారావు, పింఛన్‌దారుల సంఘం జిల్లా అధ్య క్షుడు పెద్దింటి అప్పారావు పాల్గొన్నారు.

సంక్షేమంలో దేశానికే ఆదర్శం



మహిళకు పథకాలను వివరిస్తున్న నాయకులు

చీపురుపల్లి: ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని పలువురు ప్రజాప్రతి నిధులు ,మండల వైఎస్సార్‌సీపీ నాయకులు అన్నా రు. చీపురుపల్లి మేజర్ పంచాయతీ సచివాలయం -4 పరిధిలోని లావేరు రోడ్, కొత్తగవిడివీధి, చెరు వుగట్టు తదితర ప్రాంతాల్లో సోమవారం 'గడప గడ పకు మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించారు. నాయకులు ఇంటింటికీ వెళ్లి నాలుగున్నరేళ్ల వైఎ స్సార్‌సీపీ ప్రభుత్వం పాలనలో సంక్షేమ పథకాల ద్వారా ప్రతీ కు టుం బానికి చేకూరిన లబ్ధి ని వివరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీల కతీతంగా అర్హులంద రికీ పథకాలు అంది స్తున్న ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందన్నారు. పథకాల మంజూరు లో ఎలాంటి దళారీ వ్యవస్థ, రాజకీయ ప్ర మేయం లేదన్నారు. చీపురుపల్లి మేజర్ పం చాయతీ ఉపసర్పంచ్ బెల్లాన శ్రీదేవి, వైఎ స్సార్‌సీపీ మండల అధ్యక్షుడు ఇప్పిలి అనంతం, జిల్లా కార్య దర్శి వలిరెడ్డి శ్రీనివాస నాయుడు, నాయకులు పతివాడ రాజారావు, ఇప్పి లి గోవింద, ఎల్.ప్రభాత్, గవిడి కల్కి, రఘుపాత్రు ని శివ, శ్రీను, ఇన్‌చార్జి ఎంపీడీఓ జి.గిరిబాల తదిత రులు పాల్గొన్నారు.

అభివృద్ధి పరిరక్షణకు చర్యలు

- గడిచిన నాలుగున్నరేళ్లలో కార్పొరేషన్ స్థాయిలో నగర అభివృద్ధి
- ఎమ్మెల్యే కోలగట్ల చొరవతో నగర సుందరీకరణ
- అభివృద్ధి పనులను పరిరక్షించేందుకు చర్యలు ప్రారంభించిన కార్పొరేషన్



డిసెంబర్ ఒకటి నుంచి గోడలపై ఇలాంటి పోస్టర్లు నిషేధం





అభివృద్ధి కార్యక్రమాలతో సుందరంగా దర్శనమిస్తున్న ట్యాంక్‌బండ్ రోడ్, మయూరి జంక్షన్‌లు



విజయనగరం: విజయనగరం పేరుకు జిల్లా కేంద్ర మైనా ఒకప్పుడు పెద్ద పల్లెటూరు అనే భావన ఉం డేది. అయితే ప్రస్తుతం అభివృద్ధి చెందిన నగరాల సరసన నిలిచిందంటే ఆ గొప్పతనం విజయనగర వాసులకే చెల్లుతుంది. కోట్లాది రూపాయలు వెచ్చించి ఎంతో అందంగా, ఆకర్షణీయంగా తీర్చి దిద్దిన వైనం ఆదర్శప్రాయమనే చెప్పాలి. ఒకవైపు ప్రజాప్రతినిధులు, మరోవైపు అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి కార్పొరేషన్ స్థాయికి నగరాన్ని తీసుకువెళ్లాలన్న దృఢ సంకల్పంతో చేసిన ప్రయ త్నాలు సత్ఫలితాలు ఇచ్చాయి. అయితే వీటన్నిం టినీ పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మాత్రం ప్రజలపైనే ఉందని మరోసారి చెప్పక తప్పదు. గడిచిన నాలుగున్నరేళ్లలో జరిగిన అభివృద్ధిని సం రక్షించుకునేలా కార్పొరేషన్ యంత్రాంగం చర్యలు చేపట్టింది.

వాణిజ్య కేంద్రం

వాస్తవంగా చెప్పాలంటే ఉత్తరాంధ్రకు వాణిజ్య కేం ద్రంగా ఉండే విజయనగరం అప్పట్లో అనుకున్నం త అభివృద్ధి సాధించలేకపోయింది. కారణాలు ఏమైనప్పటికీ నగరాన్ని మాత్రం తీర్చిదిద్దలేక పోయారనే చెప్పవచ్చు. ప్రస్తుతం రోజులు మారాయి. అందుకు తగ్గట్లుగానే మున్సిపాలిటీగా ఉన్న పట్టణం కార్పొరేషన్ స్థాయికి ఎదిగింది. 2021లో జరిగిన ఎన్నికలు కార్పొరేషన్ స్థాయిలో జరగడంతో 50 డివిజన్‌లు ఏర్పడ్డాయి. శివారు ప్రాంతాలను కూడా కలుపుకుని అతి పెద్ద నగరం గా రూపాంతరం చెందింది. సుమారు 65 వేల ఇళ్ల సముదాయాలతో ప్రస్తుతం కార్పొరేషన్‌గా ఏర్ప డింది. దీంతో అదే స్థాయిలో అభివృద్ధి కూడా జర గాలన్నదే ప్రజాప్రతినిధులు, అధికారుల ఆలోచన. అందుకు తగ్గట్లుగానే నగరంపై పూర్తి అభిమానం, అంచనాలు ఉన్న డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి ఇందుకు చొరవ చూపారు. విజయనగ రాన్ని కార్పొరేషన్ స్థాయికి తగ్గట్టుగా అభివృద్ధి చేయాలని సంకల్పించారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్న ప్పటికీ అందుకు అవసరమైన వనరులు సమకూ ర్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. కార్పొరేషన్ బడ్జెట్ రూ.140 కోట్లకు చేరుకునేలా ప్రయత్నించి, సఫలమయ్యారు. తొలుత శత శంకుస్థాపనలతో వంద పనులు చేపట్టి మౌలిక సదుపాయాలు కల్పిం చారు. తదనంతర కాలంలో ద్విశత శంకుస్థాపన కార్యక్రమం చేపట్టి 200 అభివృద్ధి పనులు చేపట్టారు. వీటిలో దాదాపుగా 90 శాతం వరకు పనులు పూర్తి చేశారు. ఇలా ఒక వైపు అభివృద్ధి, మరోవైపు నగర అందాలపై డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి దృష్టి సారించారు. రహదారుల విస్తరణ పనులు చేపట్టి పూర్తి చేశారు. నగరాన్ని శోభాయమానంగా తీర్చిదిద్దడంతో ప్రజల నుంచి ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.

పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రజలదే..

ప్రజాప్రతినిధులు, అధికారులు ఎంతో ప్రయాస కోర్చి, ఎన్నో కోట్ల రూపాయలు వెచ్చించి ఏర్పాటు చేసిన అభివృద్ధి పనులను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రజలపైనే ఉంది. నగర అందాలు, సుంద రీకరణకు విఘాతం కలిగించే వారిపై ఉక్కుపాదం మోపేందుకు రంగం సిద్ధం చేశారు. ఇష్టారాజ్యం గా ప్రైవేట్, ప్రభుత్వ గోడలపై పోస్టర్లు అతికించ డం, నినాదాలు రాసి నగర అందాలకు ఇబ్బంది కలిగించే వారిపై చర్యలకు ఉపక్రమించనున్నారు. చట్టపరమైన చర్యలతో పాటు పది వేల రూపా యల అపరాధ రుసుం కూడా వసూలు చేయను న్నారు. ఇందుకోసం డిసెంబర్ ఒకటో తేదీ నుంచి నగర ప్రణాళిక అధికారులు, ప్రజారోగ్య సిబ్బంది రెండు బృందాలుగా ఏర్పడి నిత్య పర్యవేక్షణ చేస్తారని కార్పొరేషన్ కమిషనర్ రెడ్డి శ్రీరాములనా యుడు స్పష్టం చేశారు.